# నార్పలలో వీర జవాన్

## వరికుంట్ల సుబ్బయ్య అంత్యక్రియలు పూర్తి

- నార్పలలో వీరజవాన్ వరికుంట్లసుబ్బయ్య కుటుంబసభ్యులను పరామర్శించి
- ఓదార్చిన ఎమ్మెల్యే బండారుశ్రావణి శ్రీ ఆర్డీఓ కేశవ నాయుడు,
- జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప








**అనంతపురం బ్యూరో డిసెంబర్ 12: నవభూమి** ఈ నెల 9 న జమ్ము పూంచ్ సెక్టార్ మన దేశ సరిహద్దు ప్రాంతంలో సైనిక విధుల్లో పహారా కాస్తూ తన తోటి 30 మంది సైనికుల ప్రాణాలను కాపాడి, మైనింగ్ బ్లాస్ట్ లో వీర మరణం పొందిన మన వీర జవాన్ ప్రకాశం జిల్లా రావిపాడు నివాసి వరికుంట్ల సుబ్బయ్య అంత్య క్రియలు గురువారం తన భార్య, పిల్లలు నివాసం ఉంటున్న నార్పల మండల కేంద్రంలో తమ తోటలో వీర సుబ్బయ్యనుఅధికారిక సైనిక లాంఛనాలతో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. వందలాది మంది ప్రజలు, కుటుంబ సభ్యులు, జిల్లా, డివిజన్, మండల అధికారులు, ఆర్మీ అధికారులు, తోటి సైనికులు, మాజీ సైనికుల అశ్రునయనాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. తన భార్య పిల్లలు నివాసం ఉంటున్న అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రానికి బెంగళూరు ఎయిర్ పోర్టు నుండి మిలిటరీ అంబులెన్సు లో వీర సుబ్బయ్య పార్థివ దేహం బుధవారం రాత్రి చేరుకుంది. నార్పల క్రాస్ నుండి పోలీస్ ఎస్కార్ట్ తో, ఎన్ సీ సీ విద్యార్థులు, గ్రామస్థుల మధ్య ర్యాలీతో వీర జవాన్ సుబ్బయ్య పార్థివ దేహం మృతుని కొత్త ఇంటి వద్ద సైనికుల పహారాలో రాత్రంతా గురువారం ఉదయం వరకు సందర్శకుల దర్శనార్థం ఉంచారు. గురువారం ఉదయం వీర జవాన్ కుటుంబ ఆచారం ప్రకారం మృతదేహం వద్ద కార్యక్రమాలు పూర్తి అయిన అనంతరం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,ఆర్డీఓ కేశవ నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప, డీఎస్పీ వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఆలం నరసానాయుడు తదితరులు వీరజవాన్ పార్థివ దేహం వద్ద పూలదండలను ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే వీర జవాను సుబ్బయ్య కుటుంబ సభ్యులైన భార్య లీలావతి, మృతుని తల్లి గాలెమ్మ, పిల్లలు సాయి, లాస్య ప్రియలను, సుబ్బయ్య అత్త మామలను స్థానిక శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప తదితరులు పరామర్శించి, ఓదార్చి వారికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం, మిలిటరీ వాహనంలో వీర జవాను సుబ్బయ్య అంతిమ యాత్ర కొనసాగింది. మృతుని తోటలో వారి ఆచారం అంతిమ సంస్కారాలు పూర్తి అయిన తరువాత మిలిటరీ హానర్స్ ప్రకారం వీరజవాను తల్లి, భార్య, లోకల్ ఎమ్మెల్యే, ఆర్మీ యూనిట్స్ అధికారులు, ఆర్డీఓ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి, డీఎస్పీ, ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్, ఇతర అధికారులు, కుటుంబ సభ్యులు వీర జవాన్ పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి అంతిమ నివాళులు అర్పించారు. అనంతరం పార్థివ దేహంపై కప్పి ఉంచిన జాతీయ జెండాను తీసి సైనిక అధికారులు వీర జవాన్ తల్లి, భార్యకు ఉద్విగ్న పూర్వక వాతావరణంలో అందించారు. అనంతరం, 14 మంది ఆర్మీ సైనికులు మూడు రౌండ్లు చొప్పున మొత్తం 52 రౌండ్లను గాల్లో పేల్చి అంత్యక్రియలు పూర్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డైరెక్టర్, సైనిక సంక్షేమ శాఖ తరపున జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి, జిల్లా కలెక్టర్ తరపున ఆర్డీవో కేశవ నాయుడు, ఎస్పీ తరపున డీఎస్పీ వెంకటేశులు, స్థానిక ఎస్ ఐ సాగర్, పోలీసు అధికారులు, రాయలసీమ, ప్రకాశం, బళ్లారి జిల్లా నుండి మాజీ సైనికులు, జిల్లా మాజీ సైనిక సంఘం తరపున పి. విశ్వేశ్వర రావు, పెద్ది రెడ్డి , మిలిటరీ అధికారులు వందలాది మంది ప్రజలు వీరజవాన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఇండియన్ ఆర్మీ తరపున సికంద్రాబాద్ నుండి ఈ ఎం ఈ రెజిమెంట్ లెఫ్టినెంట్ కల్నల్ జాకబ్, 9 మద్రాస్, 26 ఆర్ ఆర్, ఏ ఓ సీ, ఎన్ సీ సీ రెజిమెంట్స్ ఆర్మీ అధికారులు, జవాన్లు, స్థానిక నాయకులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు, వందల సంఖ్యలో స్థానిక ప్రజలు వీర జవాన్ అతక్రియల్లో పాల్గొని, ఘనంగా నివాళులు అర్పించి..వీర జవాన్ సుబ్బయ్య అమర్ రహే అని నినాదాలు చేస్తూ.. అశ్రు నయనాలతో, సైనిక లాంఛనాలతో ..వీర జవాన్ సుబ్బయ్య కుటుంబ సభ్యులు అంత్యక్రియలునిర్వహించారు.




# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

- 7,41,000/- విలువగల బంగారం,వెండి ఆభరణాల స్వాధీనం
- పోలీస్అధికారులు సిబ్బందిని అభినందించిన జిల్లాఎస్పీ తుషార్ డూడి




**బాపట్ల – నవభూమి :** రైలు పట్టాల వెంబడి వుండే ఇళ్లల్లో దొంగతనాలు చేస్తున్న అంతరాష్ట్ర దొంగను చీరాల పోలీసులు అరెస్టు చేశారు..గురువారం చీరాల ఒకటవ పట్టణ పోలీసు స్టేషనులో విలేఖరుల సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో చీరాల డి ఎస్పి ఎండీ మొయిన్ మాట్లాడుతూ కస్తూరి అప్పన్న అలియాస్ శ్రీను అంతరాష్ట్ర దొంగ ఇతనిపై ఇప్పటికే పలు ప్రాంతాలలో 72 కేసులు వున్నాయని కొన్ని కేసులలో అరెస్టు పెండింగ్ లు ఉన్నాయన్నారు..చివరి సారిగా బాపట్ల జైలు నుంచి విడుదలయ్యాడని రాత్రి సమయాలలో రైల్వే ట్రాక్ వెంబడి వుండే ఇళ్లలో దొంగతనాలు చేస్తున్నాడని బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో చీరాల ఒకటవ పట్టణ సీఐ శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఎస్ ఐ కమలాకర్ రెండు టీములుగా ఏర్పడి రాబడిన సమాచారం మేరకు దొంగను పట్టుకున్నారని తెలిపారు.దొంగ వద్ద నుంచి ఐదు కేసులకు సంబంధించిన 98గ్రాముల బంగారం,150గ్రాముల వెండి ని రికవారి చేశామని వీటి మొత్తం విలువ 741,000/- లని అన్నారు.ముద్దయిని అరెస్ట్ చెయ్యడంలో ప్రతిభ కనబరిచిన సీ ఐ శ్రీనివాసరావు,ఎస్ఐ కమలాకర్,సిబ్బంది తన్నీరు శ్రీనివాసరావు,అచ్చయ్య,ప్రసాద్, బాలాచంద్ర, కృష్ణ,వేంకటేశ్వర్లు, నాగుర్ భాషలను,జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆహార నాణ్యతా ప్రమాణాలను

# తప్పనిసరిగా పాటించాలి



# దెందులూరు మండలంలో రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

## 11 తేదీ నుంచి 8 జనవరి వరకు రెవెన్యూ సదస్సులు

## రైతులు అర్జీ చేసుకుని ఉచితంగా సమస్య పరిష్కరించుకోవచ్చు

## దెందులూరు తహసీల్దార్ బి.సుమతి



**దెందులూరు డిసెంబర్ 12 నవభూమి** దెందులూరు మండలంలో ఉన్న రైతులు వారికి ఎటువంటి భూ సమస్యలు ఉన్న ఈ నెల 11 వ తారీకు నుంచి వచ్చేనెల 8 వ తారీకు వరకు జరిగే గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులలో అర్జీ చేసుకుని సమస్య పరిష్కరించుకోవచ్చని దెందులూరు మండల తాసిల్దార్ బత్తుల సుమతి తెలిపారు. దెందులూరు ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దెందులూరు మండలంలో ఉన్న రైతులందరూ వారికి ఎటువంటి భూ సమస్యలు సరిహద్దు వివాదాలు, ఎటువంటి భూ సమస్యలు ఉన్న గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులలో అర్జీ చేసుకుని ఉచితంగా సమస్య పరిష్కరించుకోవచ్చు అని ఎమ్మార్వో బత్తుల సుమతి అన్నారు. 12వ తారీకు సోమవరప్పాడు, 13వ తారీకు ఉప్పుగూడెం చల్లపల్లి, 16వ తారీఖు నాడు కొవ్వలి 17వ తారీఖు నాడు దోసపాడు, 19వ తారీఖు నాడు పోతునూరు, 20వ తారీకు నాడు దెందులూరు, 21 తారీకున చలచింతలపూడి, 23 తారీకు న ముప్పవరం నరసింహపురం, 24వ తారీఖు నాడు రామన్నగూడెం ,మలక చర్ల, 27వ తారీకు నాడు కొత్తగూడెం, సింగవరం, కొమరేపల్లి, 28వ తారీఖు నాడు గాలాయగూడెం, 30వ తారీఖు నాడు అక్కిరెడ్డిగూడెం, నాగుల దేవునిపాడు, జనవరి మూడవ తారీకు నాడు తిమ్మన్నగూడెం, నాలుగో తారీఖు నాడు మేధనరావుపాలెం, గుడిగుంట, ఆరవ తారీఖు నాడు శ్రీరామవరం, 8వ తారీఖు నాడు సింగగూడెంలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని దెందులూరు మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి భూ సమస్యల పరిష్కరించుకోవాలని ఎమ్మార్వో బి. సుమతి కోరారు.

# కొవ్వలిలో అత్యంత కనులు పండుగ అయ్యప్ప పడి పూజా కార్యక్రమం



**దెందులూరు డిసెంబర్ 12 నవభూమి** మండలంలోని పలు గ్రామాల్లో అయ్యప్ప మాలదారులు స్వామియే శరణం అంటూ కటోర దీక్ష ప్రారంభించి అయ్యప్ప భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మండలంలోని కొవ్వలి గ్రామంలో గ్రామ ప్రముఖులు సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు కొమ్మిన రాము తో పాటు పలువురు అయ్యప్ప మాలదారులు దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అరటి డొప్పలతో ప్రత్యేకంగా అయ్యప్ప ఆలయాన్ని 18 మెట్లను నిర్మించి అయ్యప్ప పడిపూజా భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొవ్వలి గ్రామస్తులతో పాటు పలు వూరు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పీవీకేకె ఐటీలో పరిశోధన, మేధో సంపత్తి హక్కుల

# ప్రాధాన్యతపై నిపుణుల ఉపన్యాసం

**అనంతపురం డిసెంబర్ 12 నవభూమి** పీవీకేకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధన మరియు అభివృద్ధి విభాగం ఆర్ అండ్ డి సెల్,మేధో సంపత్తి హక్కుల విభాగం ఐ పి ఆర్ సెల్ సంయుక్తంగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం లోని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కె. నాగభూషణ్ రాజు నిపుణుల ఉపన్యాసాన్ని నిర్వహించారు.ఇంజనీరింగ్ , టెక్నాలజీ విభాగ డీన్‌గా , నైపుణ్యాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి, ఇన్క్యుబేషన్ సెంటర్ డైరెక్టర్‌గా ఉన్న ప్రొఫెసర్ రాజు తమ విశ్లేషణాత్మక ప్రసంగంలో విద్యా మరియు పరిశోధనలో అగ్రగామిత్వానికి సంబంధించిన అనేక అంశాలను విశదీకరించారు.ఈ కార్యక్రమానికి పరిశోధన అభివృద్ధి డీన్ డా. జి. శ్రీనివాసన్ ఆతిథ్యం ఇచ్చారు. ప్రొఫెసర్ రాజు ప్రసంగం పరిశోధన పద్ధతులు, స్టార్టప్ ఎకోసిస్టమ్స్, మేధో సంపత్తి హక్కుల ప్రాథమికాలు, మరియు వ్యూహాత్మక ఆలోచనా విధానాలపై ముఖ్యమైన విషయాలను సమగ్రంగా పరిచయం చేసింది.తన విస్తృతమైన పరిశోధనా అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, ప్రారంభ పరిశోధకులు,వ్యాపారవేత్తలకు మార్గదర్శకత్వం అందించగల ఆచరణాత్మక వ్యూహాలను ప్రసంగంలో పంచుకున్నారు. క్రమబద్ధమైన పరిశోధన ప్రణాళిక మరియు మేధో సంపత్తి హక్కుల జ్ఞానం ఉన్నత స్థాయికి తీసుకువెళ్లగలదని ప్రొఫెసర్ రాజు గారు




ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఐపిఆర్ సెల్ కన్వీనర్ డా. కె. చెన్నకేశవులు, కో-కన్వీనర్ డా. ఎన్. చిత్ర, మరియు పరిశోధన మరియు అభివృద్ధి కో-కన్వీనర్ శ్రీ వినయ్ కుమార్ గార్లతో పాటు వివిధ అకడమిక్ విభాగాల అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డా. బి. రమేశ్ బాబు , వైస్ ప్రిన్సిపాల్ డా. దీప్తి జోర్ధనా నిపుణులను సన్మానించి, విద్యా రంగానికి చేసిన వారి సాంకేతిక మేధస్సును అభినందించారు.ఈ సమావేశం పరిశోధన సంస్కృతి ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి సంస్థ కట్టుబాటును ప్రతిబింబిస్తూ, అభిప్రాయాల మార్పిడి మరియు జ్ఞాన భాగస్వామ్యాన్ని సులభతరం చేసింది.

## ఆహార నాణ్యతా ప్రమాణాలను

# తప్పనిసరిగా పాటించాలి

◆ హెూటల్స్ యాజమాన్యాలతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ సూర్యతేజ








**నెల్లూరు,డిసెంబర్ 12,(నవభూమి)::**నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని హెూటళ్లు,హోట్ ఫుడ్ సెంటర్లు,రెస్టారెంట్లలో ఆహార నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆహార నాణ్యతా ప్రమాణాలపై జిల్లా ఫుడ్ సేఫ్టీ విభాగం, నగరపాలక హెల్త్ విభాగం కలిసి నగరంలోని హెూటళ్లు, రెస్టారెంట్ల నిర్వహకులకు అవగాహనా సదస్సును కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో కమీషనర్ సూర్యతేజ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెూటళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా కిచన్ ప్రాంతంలో అత్యంత పరిశుభ్ర వాతావరణం ఉండేలా ప్రతిరోజూ నిర్వహణ చేపట్టాలని సూచించారు.శాఖాహారం, మాంసాహారం పదార్ధాలను విడివిడిగా ఉంచుకోవాలని సూచించారు.హెూటల్ ప్రాంగణంలో ఆహార పదార్ధాలను కస్టమర్లకు అందజేసే సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కమిషనర్ సూచించారు. ఆహార పదార్థాల తయారీలో నిషేధిత కలర్ల వాడకం, కల్తీ పదార్ధాల వాడకం చేయడాన్ని పూర్తిగా నిషేదించారని,హెూటళ్లు,రెస్టారెంట్లు,హోట్ ఫుడ్ సెంటర్ల నిర్వహణకు నగరపాలక సంస్థ నుంచి పొందవలసిన అనుమతులు తప్పకుండా పొందాలని సూచించారు.ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అధికారి జి.వెంకటేశ్వర రావు,నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,నగరంలోని ప్రముఖ హెూటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# యజ్ఞ హాస్పటల్ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల - నవభూమి** : పట్టణంలోని యజ్ఞ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేయబడిన ఆర్థోపెడిక్ అండ్ సర్జరీ జనరల్ ఆపరేషన్ థియేటర్‌ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత గ్రామంలో సేవ చేయడానికి ముందుకు వచ్చి హాస్పటల్ స్థాపించి ఎంతోమంది ప్రాణాలు కాపాడారని సేవ చేయాలనే దృఢ సంకల్పంతో బాపట్లలో యజ్ఞ హాస్పిటల్ స్థాపించడం చాలా శుభ పరిణామన్నారు.భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలను అందించే విధంగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తీసుకురావాలని కోరారు.ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే విధంగా వైద్య సేవలు అందించే విషయంలో మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు.గడిచిన రెండు సంవత్సరాలలో ప్రజలలో విశేష ఆదరణ పొందుతూ సేవే లక్ష్యం సేవే మార్గం అనే నినాదంతో అనతి కాలంలోనే ప్రజల మన్ననలను పొందిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,డాక్టర్ బెల్లంకొండ యజ్ఞ శ్రీకాంత్,బెల్లంకొండ మాధవి,డాక్టర్ పవన్‌కుమార్ త్రివేది,కళ్ళం హరినాథ్ రెడ్డి,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైసిపి నేత చట్టుమాల బాలకృష్ణ జన్మదిన వేడుకలు





**దెందులూరు డిసెంబర్ 12నవభూమి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొమరేపల్లి గ్రామానికి చెందిన దళిత సంఘం నాయకులు. చట్టు మాల బాలకృష్ణ జన్మదిన వేడుకలు వైసీపీ సీనియర్ నాయకులు .దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బాయ్య చౌదరి ఆశీస్సులతో. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు. మరియు ముప్పవరం గ్రామ సర్పంచ్ డాక్టర్ మోండెం సంతోష్ కుమార్. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పల్లా యేసోబు. సంఘం నేత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కట్టా యేసు బాబు. గాలాయిగూడెం యువ నాయకులు కొత్తపల్లి శ్రీధర్. గాలాయగూడెం గ్రామ సర్పంచ్ చిలక వెంకటసుబ్బారావు. కొమిరేపల్లి ఎంపీటీసీ పులివర్తి సంతోష్ కుమార్. గుర్రం దిలీప్ కుమార్ లతోపాటు పలువురు దళిత సంఘం నాయకులు వైసిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో చటుమాల బాలకృష్ణ జన్మదిన సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి వృద్ధులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీర సైనికుడు వరికుంట్ల సుబ్బయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎంపి అంబికా



**అనంతపురం డిసెంబర్ 12 నవభూమి** జమ్ము కాశ్మీర్లో, పూంచ్ సెక్టర్ నియంత్రణ రేఖలో విధులు నిర్వహిస్తున్న వీరసైనికుడు వరికుంట్ల సుబ్బయ్య దురదృష్టవశాతం ల్యాండ్ మైన్ పేలి మరణించడమైనది. విధి నిర్వహణలో కూడా తాను చనిపోతానని తెలిసి తన తోటి 30 మంది సైనికులు కేకలు వేసి రావద్దని అలర్ట్ చేసి మరణించారని తోటి సైనికులు తాను చేసిన మేలును,సేవలను గుర్తు చేసుకున్నారని తెలియజేశారు. వరికుంట్ల సుబ్బయ్య ప్రకాశం జిల్లాలో జన్మించి, అనంతపురం జిల్లా నార్పల మండలం లీలావతిని 15 సంవత్సరాల కిందట వివాహం చేసుకున్నారని, తరువాత వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారని, నార్పల లో స్థిరపడి ఉన్నారు.గ్రామంలో వరికుంట్ల సుబ్బయ్య ని తలుచుకుంటూ, గ్రామ ప్రజలకు కన్నీటి పర్యాంతమయ్యారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

### ఇంటర మోరల్ బాలికల కోకో పోటీల్లో రాజమండ్రి ప్రభుత్వ

# ఆర్ట్స్ కాలేజీ మొదటి స్థానం

- రెండో స్థానం సాధించిన గోపన్నపాలెం వ్యాయామ కళాశాల క్రీడాకారులు
- మూడో స్థానం సాధించిన తుని ప్రభుత్వ కాలేజీ









**దెందులూరు డిసెంబర్ 12 నవభూమి** దెందులూరు మండలం గోపన్న పాలెం లోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామం విద్య కళాశాల ఆవరణలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఇంటర మోరల్ బాలికల కోకో పోటీల్లో రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీకి చెందిన క్రీడాకారులు కోకో పోటీల్లో మొదటి స్థానం సాధించారు. దెందులూరు మండలం గోపన్న పాలెం శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలకు చెందిన క్రీడాకారులు కోకో పోటీల్లో రెండో స్థానం సాధించారు. తునికి చెందిన ప్రభుత్వ కాలేజీ క్రీడాకారులు మూడో స్థానం. రాజమండ్రి కి చెందిన యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ కాలేజీ నాలుగో స్థానం సాధించారని గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ తెలిపారు. కోకో పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు.గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు .మారగాని సత్యనారాయణ.బజారు గణేష్ . చమళ్ళమూడి రాము.ఏనుగు కేబుల్ శీను.బొర్రా చందు.కొండేటి హనుమంతు టిడిపి నేతలతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ నతనియల్ బహుమతులను అందజేశారు.

### రోగులకు మెరుగైన సేవలు అందించే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి

# కమిటీ సభ్యులు కృషి చేయాలి

- అట్టహాసంగా నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం
- ప్రమాణస్వీకారంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,బిజెపి నాయకులు

**నెల్లూరు,డిసెంబర్ 12,(నవభూమి)::** నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించే విధంగా నూతనంగా ఎన్నికైన నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో అభివృద్ధి కమిటీ చైర్మన్ గా శ్రీనివాసులు గౌడ్,సభ్యులుగా బ్రహ్మారెడ్డి, సురేష్,మల్లికార్జున,వహీదా నియమితులయ్యారు.ఈ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి,సురేందర్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్,జనసేన నాయకులు చిత్తలూరు సుందర రామిరెడ్డి పాల్గొని.. నూతనంగా ఎన్నికైన నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల అభివృద్ధికి తన శక్తికి మించి కృషి చేశానన్నారు.హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల అభివృద్ధికి సహకరించాలన్నారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో అత్యధిక పరికరాలు ఉన్నాయని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.






# హాలహర్వి గ్రామంలో రెవెన్యూ సదస్సు

### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం:రైస్ మిల్ నారాయణరెడ్డి



**ఎమ్మిగనూరు,డిసెంబర్,12 (నవభూమి):** నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.రెవెన్యూ సదస్సుకు నియోజకవర్గ స్పెషల్ అధికారి సి చిరంజీవి,నోడల్ అధికారి జి వి రమణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులంతా సామరస్యంగా ఉన్నప్పుడే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు.గత ప్రభుత్వంలో భూ రీ సర్వేలో తలెత్తిన సమస్యలకు కృషి చేస్తామన్నారు.అనంతరం టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో భూ సమస్యలపై శాశ్వతం పరిష్కరిస్తారని రైతులకు తెలిపారు. రైతుల ప్రయోజనాలే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పాలన సాగిస్తున్నారని తెలిపారు.మీ దగ్గరకు వచ్చి మీ సమస్యలు తెలుసుకోని పరిష్కరించే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం రైతుల నుండి అధికారులు వినతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు దావీదు,టిడిపి గ్రామ అధ్యక్షులు నాగరాజు,డిప్యూటీ తాహాశీల్దార్ మహేష్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ జెర్మియా,వీఆర్వో నతానియేలు,రెవిన్యూ సిబ్బంది,మాజీ సర్పంచ్ దాసు,టిడిపి నాయకులు జగన్నాథ్ రెడ్డి,ఎర్రం నాయుడు,గోవిందు,వెంకటరాముడు,జి దుబ్బన్న,నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన కార్మికుడికి అండగా ఉంటా

### నెల్లూరు మేయర్ స్రవంతిజయవర్ధన్

**నెల్లూరు,డిసెంబర్ 12,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని వాహబ్ పేట ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ గాయపడి నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డ్రైనేజీ కార్మికుడు జి పెంచలయ్యను మేయర్ స్రవంతిజయవర్ధన్ పరామర్శించారు.వాహబ్ పేట ప్రాంతంలో బుధవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్వహిస్తూ మున్సిపల్ కార్మికుడు జి.పెంచలయ్య ప్రమాదవశాతు గాయపడి తన చేతి రెండు వేళ్ళు బాగా గాయపడడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మేయర్ స్రవంతిజయవర్ధన్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అతనికి కావలసిన వైద్య సహాయనికి కావలసిన ఏర్పాట్లు చేయడం జరిగింది.గాయపడిన కార్మికుడికి పూర్తిగా అండగా ఉంటామని వైద్యానికి కావాల్సిన సహాయం నగరపాలక సంస్థ ద్వారా అందిస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో మేయర్ వెంట నగరపాలక సంస్థ అధికారులు ఉన్నారు.



### రూరల్ నియోజకవర్గం ప్రజలకు ఏ అవసరం వచ్చినా

# ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

- 26వ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసిన
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





**నెల్లూరు,డిసెంబర్ 12,(నవభూమి)::** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తాము అని,రూరల్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా ఏ అవసరం వచ్చినా స్థానిక శాసనసభ్యుడిగా ఎప్పుడూ అండగా ఉంటానని నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్,డ్రైవర్స్ కాలనీ, బిట్ – 1లో 50 లక్షల రూపాయల నిధులతో సీసీ డ్రైన్,కల్వర్ట్,రీటైనింగ్ వాల్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని.. స్థానిక కార్పొరేటర్ బూడిద సుప్రజ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చెప్పిన మాటకు కట్టుబడి, దేవుడి దయతో ప్రజలందరి ఆశీస్సులతో నెల రోజుల్లోనే అన్ని హామీలను నెరవేర్చామన్నారు.డ్రైవర్స్ కాలనీ,బిట్ – 2 ప్రజల చిరకాల కోరిక హైవేకి రోడ్డు కావాలని అడిగారని,అక్కడ కూడా రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళు_న్నామన్నారు.స్థానికంగా ఉన్న ప్రజలందరూ కలసికట్టుగా,విభేదాలు లేకుండా అందరూ ఒక్కతాటిమీద ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఊరందూరు సురేంద్ర బాబు,టిడిపి నాయకులు బూడిద పురుషోత్తం యాదవ్,శివాచారి,వెంకన్న,జహీర్,కృష్ణారెడ్డి,గౌస్,నరసింహ,మాధవి, ఇలియాజ్,మునాఫ్,జుబేర్,నస్రు,జావిద్,రాజేష్,కార్తీక్, బబ్బులు,షాహుల్, షమీర్,రఫీ,శంకర్,సీనయ్య, నాగూర్,యేజస్,హమీద్,రేను,జలీల్,సర్దార్, బాబు,కృష్ణ,చాన్‌బాషా,కాలేషా,గంగయ్య,కుమార్,మజార్, పాల్గొన్నారు.

### మీడియా ప్రతినిధులపై దాడి చేసిన

# మోహన్ బాబును అరెస్టు చేయాలి

**ఎమ్మిగనూరు, (డిసెంబర్ 12 నవభూమి):** మీడియా ప్రతినిధుల పై దాడి చేసిన సినీ నటుడు,మాజీ రాజ్యసభ సభ్యుడు మంచు మోహన్ బాబు ను అరెస్టు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) తాలూకా అధ్యక్షులు బీ శ్రీనివాస నాయుడు, పట్టణ అధ్యక్షుడు జిబీ పరమేష్ డిమాండ్ చేశారు.గురువారం రాష్ట్ర ,జిల్లా కమిటీ ఆదేశాలు మేరకు ఎమ్మిగనూరు తాలూకా కమిటీ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.అనంతరం వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలబ్రెటీ కుటుంబంలో సమస్యలు ఉన్నాయని వాటిని కవర్ చేయడానికి రావాలని మంచు మనోజ్ ఆహ్వానం మేరకు మీడియా ప్రతినిధుల మోహన్ బాబు ఇంటి పరిసరాలకు వెళ్లారు. దీంతో ఆగ్రహంతో టివి లోగో తో విలేకరి పై దాడి చేసి గాయపరిచాడు.మోహన్ బాబు నిర్వహకం వల్ల టివి 9 విలేకరి రంజిత్ మోహం లో 3 ఎముకలు విరిగాయి.దీంతో రంజిత్ కు సర్జరీ జరిగింది. సమాజంలో జరిగే సంఘటనలను ప్రజలకు తెలిపేందుకు మీడియా ప్రతినిధుల ఆరాటపడతారు.అలాంటి వారి పై బహిరంగంగా దాడి చేయడం సిగ్గు చేటు. ఇటువంటి సంఘటనలు జరగకుండా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా



సహాయ కార్యదర్శి నూర్ అహ్మద్, తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ వీ రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం ఈరన్న తో పాటు టివి 9 విలేకరి యు రామకృష్ణ, ఏపీయూడబ్ల్యూజే నాయకులు బాబు రాజు, రవి కుమార్, మహేష్ రెడ్డి,రాజు, ఎల్లయ్య ఆచారి,నాగభూషణం, రహిమాన్, గాజుల వెంకటేష్, హరి, రంగన్న,ప్రసాద్,సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# నూతన వస్త్రవ్యాపారం షాప్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల నవభూమి :** పట్టణంలోని జిబిసి రోడ్డులో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం పక్కన తడికమళ్ళ వెంకట్ నూతనంగా ఏర్పాటు చేసిన కనక మహాలక్ష్మి రెడీమేడ్ బట్టల షాపును ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్ర వ్యాపారంలో దినదినాభివృద్ధి చెంది అగ్రస్థానంలో రాణించాలన్నారు.మల్టీ ఫుల్ కలర్స్ తో అన్ని కంపెనీల సంబంధించిన బ్రాండ్ వస్త్రాలు చీరాల లేదా గుంటూరు వెళ్లాల్సిన అవసరం లేకుండానే నాణ్యమైన వస్త్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలపమెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, బూర్లె రామసుబ్బారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు





**అనంతపురం డిసెంబర్ 12 నవభూమి** అనంతపురం నగరం లోవున్న శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధులు గా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. పల్లె వెంకట కృష్ణ కిషోర్ , రిటైర్డ్ డిజిపి శ్రీ ఎన్ శంకర్ రెడ్డి , శ్రీ కృష్ణ దేవరాయ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. బి. రవీంద్రనాథ్ రెడ్డి మరియు విశ్రాంత శాస్త్రవేత్త ప్రొఫెసర్. టి. శివానంద వీరంతా కార్యక్రమంనకు అతిధిలుగా విచ్చేశారు. మొట్టమొదటిగా ఈ కార్యక్రమంలో పల్లె ఉమా చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో బి. ఎస్సి హార్టికల్చర్ (హానర్స్ ) రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కలసి కళాశాలలో చేరిన మొదటి సంవత్సరము విద్యార్థిని విద్యార్థులను సభా వేదిక మీదకి పిలిచి ఒక పుష్పం ఇచ్చి ఘనంగా ఆహ్వానిచ్చారు.తరువాత అతిధులు మాట్లాడుతూ హార్టికల్చర్ కోర్స్ కి మంచి డిమాండ్ ఉందని కావున ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి బాగా కష్టపడి చదివి జాతి రత్నాలు గా మంచి పేరు ప్రాక్యతలు తెచ్చుకోవాలని విద్యార్థులుకి తెలియజేశారు. ఉపన్యాసం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు డాన్స్ లు చేసి బాగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సాంస్కృతిక కార్యక్రమల్లో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై దాడులు, మద్యం సీసాలు స్వాధీనం:సీఐ భవాని

**కొణిదెన,డిసెంబర్ 12 (నవభూమి)** బల్లికురవ మండలంలోని కొణిదెన గ్రామంలో గురువారం మార్టూరు మండలం నాగరాజు పల్లి గ్రామానికి చెందిన దేవరకొండ పోలయ్య అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నాడనే సమాచారంతో ఎక్సైజ్ సీఐ భవాని ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. అతనిని అరెస్టు చేసి 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు సీఐ భవాని చెప్పారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బెల్టు షాపుల నిర్వహణ, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సిఐ భవాని తెలియజేశారు. అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించే వారి గురించి తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె చెప్పారు.



# అంగన్వాడీ నిర్వహణ అద్భుతం

- గోరంట్లమండలం పాలసముద్రం అంగన్వాడీ కేంద్రం నిర్వహణ బాగుందంటూ కితాబు
- ఇక్కడికేంద్రంలో టీహెచ్ఆర్ నిర్వహణను జిల్లాఅంతటా అమలుచేయాలని ఐసీడీఎస్‌పీడీకి ఆదేశం
- ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత, అంగన్వాడీ వర్కర్ సుభద్ర పని తీరును మెచ్చుకున్న చైర్మన్
- ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ◆ ప్రతాప్ రెడ్డి ప్రశంస



**అనంతపురం డిసెంబర్ 12 నవభూమి** అంగన్వాడీ కేంద్రం నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, చిన్నారుల సామర్థ్యం, రికార్డుల నిర్వహణ..ఇలా ప్రతి అంశం నన్ను ఆకట్టుకున్నాయి. మీ పని తీరుకు అద్దం పట్టాయి. టీ.హెచ్.ఆర్(టేక్ హెూం రేషన్) రికార్డుల నిర్వహణ, ప్రతి ఒక్క ఐటానికి సంబంధించి లబ్దిదారులతో సంతకాలు తీసుకోవడం చాలా చక్కగా ఉంది. జిల్లా అంతటా ఇదే విధానాన్ని అమలు చేయండి.. అంటూ ఏపీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ బద్వేలు విజయ ప్రతాప్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా రెండ్రోజుల పర్యటనకు వచ్చిన ఆయన.. గురువారం ఉదయం హిందూపురం నుంచి నేరుగా గోరంట్ల మండలం పాలసముద్రం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రానికి రాగానే చిన్నారులు పూలు ఇచ్చి వెల్ కం సర్ అంటూ స్వాగతం చెప్పారు. చిన్నారులందరికీ ఆయన షేక్ హ్యాండ్ ఇచ్చారు. చాకలెట్లు పంచిపెట్టారు. పిల్లల హాజరు రికార్డులు పరిశీలించారు. 18 మంది పిల్లలకు గాను 13 మంది హాజరయ్యారు. మిగిలిన పిల్లలు ఏమయ్యారని అంగన్వాడీ కార్యకర్త శుభద్రను అడిగారు. వాతావరణ మార్పుతో జ్వరాలు వచ్చి రాలేదని ఆమె బదులిచ్చారు. ఇక్కడి అంగన్వాడీ కేంద్రం నిర్వహణ పట్ల తాను సంతృప్తిగా ఉన్నట్లు ఆయన అన్నారు.చైర్మన్ కు బాలల గేయాలు, కథల పుస్తకాలు బహూకరణ జిల్లా పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రం తనిఖీకి వచ్చిన ఏపీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ బద్వేలు విజయ ప్రతాప్ రెడ్డికి గోరంట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత కొండసాని తాను స్వయంగా రచించిన బాలల గేయాలు, కథల పుస్తకాలను బహూకరించారు. చిన్ని చిన్ని పదాలతో చిన్నారులను సైతం చదివించగలిగిన గేయాలు, కథలు రాయడం బాగుందని అభినందించారు. ఐసీడీఎస్ లో ఉద్యోగం చేస్తూ మంచి మంచి కథలు, గేయాలు రాసే గొప్ప కవి, రచయిత్రీ ఉండడం తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన మనసులో మాట బయటపెట్టారు. రజిత కొండసానిని అభినందిస్తూ.. పని ఒత్తిడిలో పడి సాహిత్యానికి దూరం కావొద్దని, ఏమాత్రం తీరిక దొరికినా పిల్లల కోసం ఇటువంటి కొత్త కొత్త గేయాలు, కథలు రాయండంటూ ప్రోత్సహించారు.

# ఉచిత ఇసుక నిబంధనలకు ఉక్కు పాతర

- ఉల్టా చట్టానికి తూట్లు ◆ బహిరంగంగా చెప్పుకుంటున్న ఇసుకాసురులు
- శారదా నది పరి వాహక ప్రాంతానికి పొంచి ఉన్న ముప్పు పోలీసు రెవెన్యూఅధికారులకు
- మామ్ముళ్లూ ఇచ్చి తవ్వకాలు చేపడుతున్నామని

**మాడుగుల డిసెంబర్ 12 నవభూమి దేవరాపల్లి :** ఉచిత ఇసుక నిభందనలకు పాతర వేస్తు ఉల్టా చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘించి శారదా నది పరివాహక ప్రాంతాన్ని నాశనం చేస్తు పోలీసు రెవెన్యూ, మైనింగ్ అదికారులకు మామ్ములు ళ్ళ ఇస్తున్నట్లు ఇసుకాసురులు బహిరంగంగానే చేప్పుకుంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు. గురువారం తామారబ్బ తెనుగు పూడి వెంకట రాజుపురం తిమిరాం వేచలం బోయిల కింతాడ గ్రామాల్లో శారదా నదిలో ఇసుక తవ్వకాలు చేపడుతున్న ప్రాంతాల్లో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విదానం సక్రమంగా అమలు కావడం లేదన్నారు.కొంత మంది అదికారులకు, కాసులు వర్షం కురిపిస్తుందని ఆరోపించారు.ప్రతి నెల అదికారులకు 15 వేలు 20 వేలు వరకు ముడుపులు ఇస్తున్న ఇసుకాసురులు బహిరంగంగానే చేబుతున్నారని తెలిపారు,. దింతో అదికార యంత్రాంగం పట్టి పట్ట నట్టు వ్యహరించడంతో ఇసుకాసురులు బరి తెగించి తవ్వకాలకు పూనుకుంటున్నారని తెలిపారు. మండలం లోని ఇంతటి దౌర్బగ్యపు పరిస్థితి మునుపు ఎన్నడు లెదన్నారు.ఇసుక ఇల్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వ అవసరాలకు ఉపయోంచు కోవాలని, ప్రభుత్వ నిభందనులు పెట్టిందని తెలిపారు. అంతే కాని ఇతర జిల్లా లకు మండలాలకు తీసుకోని వెళ్ళాలని నిభందనులు లెవన్నారు.అలా తీసుకోని వెళ్ళాలంటే ఎక్కడ నుండి ఎక్కడికి తీసుకు వెళ్తున్నారు ట్రాక్టర్ కు బోర్డు పెట్టి అదికారులు అనుమతి పోంది తీసుకు వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. దేవరాపల్లి మండల కేంద్రానికి జిల్లా ఎస్పీ వచ్చినప్పుడు అక్రమ ఇసుక పై ఉక్కు పాదం మోపుతామని రాత్రి పూటలా ఇసుక తీసుకు వెళ్ళరాదని చేప్పారని తెలిపారు. కాని దానికి బిన్నంగా ఇక్కడ జరుగుతుందని తెలిపారు. ఉల్టా చట్టం ప్రకారం ఇసుక తవ్వకాలు చేపట్టినప్పుడు ప్రోక్లైన్లు డ్రోజర్లు వాడరాదని మీటర్ లోతుకు మించి తవ్వరాదని నిభందనలు ఉన్నాయని విటికి పూర్తిగా వ్యతిరేకంగా జరుగుతుందని తెలిపారు. లబ్దిదార్లు వేలాది రూపాయలు ఖర్చు చేసి ఇసుక కోనుకుంటున్నారని తెలిపారు.కోన్ని ర్యాంపుల్లో పంచాయతీ వేలం పాఠలు





నిర్వహిస్తున్నారి తెలిపారు.అక్రమ ఇసుక తవ్వకాలు అరి కట్టవలసిన అదికారులే కంచె చేను మేసినట్లు, వ్యహరించడంతో ఇసుక మాఫియా రెచ్చిపోతుందని తెలిపారు.దీని వలన నది పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని వెంటనే ఉచిత ఇసుక నిభందనల ప్రకారం తవ్వకాలు చేపట్టాలని,లబ్దిదారులకు ఉచితంగా ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రోడ్డు మద్యలో ట్రాక్టర్లు వెళ్ళినప్పుడు అతివేగంగా వెళ్ళడం ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. మరి కోంత మంది ట్రాక్టర్ డ్రైవర్లు చిన్న పిల్లలు లైసెన్స్ లెని వారు సైతం ట్రాక్టర్లు నడుపు తున్నారని తెలిపారు.దీనిపై పూర్తిగా అదికారులు ద్రుష్టి పెట్టి చర్యలు చేపట్టాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత రూ.లక్ష విరాళం

**తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ప్రకటించిన మేరకు విరాళం**

**విద్యార్థుల అవసరాలకోసం వినియోగించాలని ఎమ్మెల్యే సునీత సూచన**



**అనంతపురం డిసెంబర్ 12 నవభూమి** రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఇటీవల పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఈసమావేశంలో విద్యార్థుల అవసరాలకోసం లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు ఇవాళ స్థానిక పంచాయతీ సర్పంచ్ సాకే తిరుపాల్, కన్వీనర్ కొండప్ప గార్ల సమక్షంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు గారికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ డబ్బును పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం వినియోగించాలన్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొల్లి పరిష్కరిస్తామన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని.. ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వాలి

**గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి**

**మాడుగుల డిసెంబర్ 12 నవభూమి** మండలంలో జాలంపల్లి పంచాయతీ లో పెద పిట్ట గెడ్డ రెవెన్యూ సదస్సుల్లో ఫారెస్ట్ భూములు పట్టాలు ఇవ్వాలని గిరిజనులు రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఎస్.గణపతిరావు కి గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ మండలం లోని పెద పెట్ట గెడ్డ రెవెన్యూ సదస్సు లో గత అనేక సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు చుట్టు తిరుగుతూ ఉన్నామని తెలిపారు.ఇప్పటికే పేదలు ఈ భూముల్లో జీడీ మామిడి తోటలు వేసుకొని ఉపాధి పొందుతున్నారని తెలిపారు.అయితే పట్టాలు సమస్య పరిష్కారం కాక పోవడంతో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు స్కీములు అందడం లేదన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని వెంటనే పోడు ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వాలని బంజరు భూములు డి పారం భూములకు. సీలింగ్ భూములకు ప్రభుత్వం స్పందించి పట్టాలు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బచ్చుల వెంకటేష్ , బచ్చుల వరహాలు దొర , వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం..

# ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది

- మారుమూల గ్రామాలకు సైతం అభివృద్ధి ఫలాలు అందేలా..
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి: ఎమ్మెల్యే రాము
- గుడ్లవల్లేరులో రూ.52 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న పోల్ రాజ్ కెనాల్..
- రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే రాము









**గుడివాడ డిసెంబర్ 12:** సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కృషిచేసే ప్రభుత్వమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో రూ.52 లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న పోల్ రాజ్ కెనాల్ గట్టు రోడ్డును ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం సాయంత్రం ప్రారంభించారు.తొలుత ఎమ్మెల్యే రాము మరియు కూటమి నేతలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రహదారి ప్రారంభోత్సవ అనంతరం, స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ...గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా... మారుమూల గ్రామాలకు సైతం అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రాముకు పేర్కొన్నారు. సమస్యలు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు చేయడమే కాక... రికార్డు స్థాయిలో రైతుల ఖాతాల్లో గంటల వ్యవధిలోనే నగదు జమ అయ్యేలా ప్రభుత్వం చేసిన కృషికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో, ప్రజలందరూ సంతోషంగా ఉంటే చూసి ఓర్వలేని జగన్ తన విష రాజకీయాలు తిరిగి ప్రారంభించారని ఎమ్మెల్యే రాము ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి,ఎంపీడీవో సారధి, తాసిల్దార్ లోకరాజ్, పిఆర్ఏఈ నాగేశ్వరరావు, పంచాయతీ ఈవో నరసింహారావు, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి, వల్లభనేని వెంకట్రావు, వల్లభనేని సుబ్బారావు, చాపరాల రాజేశ్వరరావు, చేకూరు జగన్మోహన్రావు, చాపరాల బాలాజీ, పళ్లెం నరసింహారావు, కొలా రాధాకృష్ణ, మురాల నరేష్, అట్లూరి దిలీప్, జంగం మోహన రావు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, నాగూర్,జనసేన నాయకులు పేర్ని జగన్, తోట చిన్నారి, పలువురు కూటమి పార్టీల నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల హక్కులు ప్రభుత్వాల వైఖరి..

- అంశంపై సదస్సు
- ముస్లిం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో

**ఒంగోలు, డిసెంబరు 12 (నవభూమి)** నెల 18 తేదీన ప్రపంచ మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ముస్లిం ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో " మైనారిటీల హక్కులు- ప్రభుత్వాల వైఖరి " అంశంపై స్థానిక ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాల్ లో సదస్సు కు ప్రధాన వక్త గా 'ఎం ఎల్ సి. కె ఎస్ లక్ష్మణరావు' హాజరవుతున్నరని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముస్లిం సంఘాల నాయకులు సదస్సు కరపత్రం ఆవిష్కరించారు సందర్భంగా దేశంలో ముస్లిం మైనారిటీ సమూహాలమీద, మణిపూర్ ఆదివాసుల మీద మతోన్మాదులు భౌతిక దాడులకు తెగబడుతూ మానప్రాణాలు హరించి వేస్తున్నా కేంద్రంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం మౌనం వహించడం బాధకరమని తెలిపారు ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాల్ లో సదస్సు జరగబోయే ఈ సదస్సు కు లౌకిక ప్రజాస్వామిక వాదులందూ హాజరు కావలసినదిగా కోరారు..ఈ సమావేశంలో సీనియర్ ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్, ముస్లిం సామాజిక కార్యకర్త పఠాన్ కరిముల్లా ఖాన్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్,ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫి, అవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# వీర జవాన్ సుబ్బయ్య మృతికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సంతాపం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా




**పొదిలి,డిసెంబర్ 12 (నవభూమి)** భరతమాత ముద్దుబిడ్డ దేశ రక్షణ కోసం గత 23 సంవత్సరాలుగా సైన్యంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ జమ్మూ కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తూ తీవ్రవాదులు అమర్చిన ల్యాండ్ మైన్ నుండి తన తోటి సైనికులు 30 మంది ప్రాణాలు కాపాడి అమరుడైన ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన వరికుంట సుబ్బయ్య మృతికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మృత్యువులో నూ తన తోటి వారినీ ఆదుకోవాలని ధైర్య సాహసాలను ప్రదర్శించి వారినీ అప్రమత్తం చేసి 30 మంది ప్రాణాలను కాపాడిన సుబ్బయ్యకు కేంద్ర ప్రభుత్వం పరమ వీర చక్ర అవార్డు ఇవ్వాలని, ఒక సామాన్య రైతు కుటుంబ మైన ఆ కుటుంబానికి, వారి భార్య బిడ్డలకు, వారి తల్లిదండ్రులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదోదికం గా ఆర్థికంగా రెండు కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని వారి పిల్లల చదువుకు అయ్యే ఖర్చును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లు పూర్తిగా భరించాలని సుబ్బయ్య సతీమణికి స్పెషల్ పెన్షన్ ఇవ్వాలని ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని అలాగే వారు కోరుకునే చోట ఐదు సెంట్ల ఇళ్ల స్థలాన్ని, ఇంటిని నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని షేక్ సైదా తెలిపారు.

# విజయనగరం ఏపిఎస్ ఆర్టీసీ రీజనల్ బోర్డు ఛైర్మన్ దొన్ను దొరను కలిసిన గ్రామ నాయకులు

**మాడుగుల డిసెంబర్ 12 నవభూమి** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్ 7.5 ఎకరా స్థలానికి 40 అడుగుల వెడల్పాటి రోడ్డు ఏర్పాటు చేసి తిరిగి ఆర్టీసీ బస్ స్టేషన్ పునః ప్రారంభించాలని మాడుగుల యువత ఆకాంక్ష మేరకు ఏ పీ ఎస్ ఆర్టీసీ విజయనగరం రీజనల్ బోర్డు ఛైర్మన్ దొన్ను దొర ని మాడుగుల గ్రామానికి చెందిన కొట్యాడ రమేష్ మరియు రొబ్బా మహేష్ గురువారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాడుగుల లో ఉన్నటు వంటి 7.5 ఎకరాల ఆర్టీసీ బస్ స్టేషన్ యొక్క డ్రోన్ వీడియో ఫుటేజ్ తో సహా అయనకి చూపించి మన సమస్య గురించి దొన్ను దొర కి విపులంగా వివరంచారు. మాడుగుల లో వున్న ఆర్టీసీ బస్సు స్టేషన్ తిరిగి ప్రారంభం చేయాలని కోరారు. అలానే విశాఖపట్నం నుండి పాడేరు, అరకు వెళ్లే ప్రతి బస్సు మాడుగుల మీదగా , అలాగే అరకు, పాడేరు, నుండి విశాఖపట్నం వెళ్లే బస్సులు మాడుగుల వచ్చి వెళ్లేలా చూడాలి అని కోరారు. చోడవరం నుండి మాడుగుల కి ట్రిపుల్ బస్సులు నడపాలని మాడుగుల గ్రామ ప్రజలు తరుపున కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో కొట్యాడ రమేష్ రొబ్బా మహేష్ పాల్గొనడం జరిగింది.



# మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు వెంకటరమణ మృతికి...గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సంతాపం

## వెంకటరమణ భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము సోదరుడు మంత్రి రవీంద్ర కుటుంబంలో తీవ్ర విషాదం నన్ను కలిసి వేసింది: ఎమ్మెల్యే రాము ఆవేదన

**గుడివాడ డిసెంబర్ 12:** మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకటరమణ(64) హఠాన్మరణంపై గుడివాడ ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంకటరమణ మృతికి ఎమ్మెల్యే రాము సంతాపం తెలిపారు. మచిలీపట్నంలోని స్వగృహంలో వెంకటరమణ భౌతిక కాయానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము... మంత్రి రవీంద్రకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులతో కలిసి మంత్రి రవీంద్రతో ఎమ్మెల్యే రాము కొద్దిసేపు మాట్లాడుతూ మనోధైర్యం చెప్పారు. మంత్రి రవీంద్ర కుటుంబంలో విషాదం తనను కలచి వేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. తనకు సోదర సమానుడైన మంత్రి రవీంద్ర కుటుంబంలో ఇది తీవ్ర విషాదమని..వెంకటరమణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వెంకటరమణ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము భగవంతుని కోరుకున్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి దేవినేని ఉమా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్,తదితర కూటమి నేతలు దివంగత వెంకటరమణ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.









# ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ..రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ సభ్యురాలు



**సంతమాగులూరు, డిసెంబర్ 12 (నవభూమి)** సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను గురువారం రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. రికార్డులను పరిశీలించగా అందులో విద్యార్థులకు 80 గుడ్లు మాత్రమే అందించగా 113 గుడ్లు రాయటంపై ఆమె ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఇలాంటివి చేస్తే ఉపేక్షించేది లేదని పద్మావతి హెచ్చరించారు. మెమోలు జారీ చేస్తున్నట్లు ఆమె చెప్పారు. అనంతరం విద్యార్థులతో ఆయా సబ్జెక్టుల పై మాట్లాడి వారి సామర్థ్యం ను తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని పద్మావతి విద్యార్థులకు సూచించారు.

# ఎమ్.కోడూరు మోద కొండమ్మకు 9 కేజీల గుడి గంటను విరాళంగా అందజేసిన గ్రామస్తులు



**మాడుగుల డిసెంబర్ 12 నవభూమి** మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ కు 9 కేజీల బరువు గల గుడి గంటను విరాళంగా గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవ రావు కు అందజేశారు. గ్రామానికి చెందిన కొల్లి అప్పల కొండ కుమారులు ఏసు బాబు , సత్తిబాబు , శివాజీ లు దంపతులు 10 వేల రూపాయల విలువ కలిగిన గుడి గంటను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు, కలిమి గోసన్న పాల్గొన్నారు.

# కుమార్తెపై అత్యాచారయత్నం

**అన్నమయ్య– నవభూమి** కన్న కూతురిపై చేయి వేసిన వ్యక్తిని తండ్రి హత్య చేసిన ఘటన అన్నమయ్య జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. కుమార్తెపై అత్యాచారయత్నం జరిగినా పోలీసులు సరిగా స్పందించలేదని, అందుకే నిందితుడిని తానే హత్య చేశానంటూ బాలిక తండ్రి విడుదల చేసిన వీడియో తాజాగా సంచలనం సృష్టిస్తోంది. తమకు సరైన న్యాయం జరగకపోవడంతోనే హత్య చేసినట్లు నిందితుడు వీడియోలో పేర్కొన్నాడు. న్యాయం జరగకపోతే సామాన్యుడు రియాక్షన్ ఇలానే ఉంటుందని అతను ఆవేదన వ్యక్తం చేశాడు. తాను చేసింది తప్పని తెలుసని కానీ, తండ్రిగా చేసింది మాత్రం ఒప్పేనంటూ అతను వీడియో రిలీజ్ చేశాడు. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలో గత శనివారం తెల్లవారుజామున నిద్రస్తున్న ఓ వికలాంగుడైన వృద్ధుడు(59) దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తి నిద్రస్తున్న ఆ వృద్ధుడి తలపై ఇనుప రాడ్డుతో బలంగా మోది హత్య చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే తాజాగా మృతుడి బంధువు కువైట్ నుంచి విడుదల చేసిన వీడియో తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. హత్య చేసింది తానేనని, అందుకు బలమైన కారణం ఉందని వీడియోలో వెల్లడించారు. తన కుమార్తె విషయంలో అనుచితంగా ప్రవర్తించాడని, అందుకే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు చెప్పుకొచ్చాడు. వృద్ధుడిని చంపినందుకు తాను ఏమాత్రం పశ్చాతాపం పడడం లేదని బాలిక తండ్రి చెప్పాడు.